క్లుప్తంగా

తిమ్మాజిపేటలో వైద్య శిబిరం



నాగర్‌కర్నూల్(బిజినేపల్లి): తిమ్మాజిపేట మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన వైద్య శిబిరంలో భవన నిర్మాణ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. దాదాపు 100 మందికి పరీక్షలు నిర్వహించిన్నట్లు వెల్నెస్ ఆస్పత్రి వర్గాల నిర్వాహకులు తెలిపారు. రక్త నమునాలను సేకరించామని, పరీక్షలకోసం ల్యాబ్‌కు పంపించినట్లు పేర్కొన్నారు. ఆ సంఘం మండల అధ్యక్షుడు శివ, మల్లేష్‌లు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



కొల్లాపూర్: మహిళల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మున్సిపల్ చైర్‌పర్సన్ మేకల రమ్యానాగరాజు అన్నారు. గురువారం పట్టణంలోని రేషన్ దుకాణాల ఎదుట గ్యాస్ సిలిండర్ సబ్సిడీ ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీదేవి గౌతంగౌడ్, పిన్నంశెట్టి జ్యోతి, రేషన్‌డీలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవ కమిటీ సమావేశం

కల్వకుర్తి టౌన్: మున్సిపాలిటీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం దసరా ఉత్సవ కమిటీ సమావేశం అయ్యారు. ఈ నెల 12న దసరా సందర్భంగా జమ్మి చెట్టు పూజ, సాంస్కృతిక కార్యక్రమాలు, రావణ దహనం కార్యక్రమాలపై చర్చించారు. మున్సిపాలిటీ కార్యాలయం పక్కనే ఉన్న బీఎస్‌ఎన్‌ఎల్ గ్రౌండ్‌లో దసరా ఉత్సవాలు నిర్వహిస్తునట్లు కమిటీ సభ్యులు తెలిపారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ సత్యం, కౌన్సిలర్లు రాహోటి శ్రీశైలం, భోజిరెడ్డి, పలు పార్టీల నాయకులు, హిందూ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

డీఎస్పీ తనిఖీ



అమ్రాబాద్: పదర పోలీస్‌స్టేషన్‌ను గురువారం డీఎస్పీ శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు రిజిస్టర్లను తనిఖీ చేశారు. క్రైం వాహనాల వివరాలను ఎస్‌ఐ రాజును అడిగి తెలుసుకున్నారు. దేవీశరన్నవ రాత్రి ఉత్సవాలకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు.

చెంచులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలి



కొల్లాపూర్: చెంచులందరికీ ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని చెంచు సంఘం నాయకులు నిమ్మల శివ, బర్మాల మల్లేష్‌లు గురువారం ఎంపీడీఓ మనోహర్‌ను కోరారు. మండలంలోని చెంచుల వివరాలను ఎంపీడీఓకు వివరించారు. చెంచులకు ఆధార్, రేషన్‌కార్డులు లేవని, కులధృవీకరణ పత్రాలు వెంటనే ఇవ్వాలని కోరారు. గుర్తింపు పత్రాలు లేకపోవడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందలేకపోతున్నారని తెలిపారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయాలి



ఉప్పునుంతల: కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికీ రూ. 2 లక్షల రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలుచేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్ దేశ్యానాయక్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇప్పటివరకు 50 శాతం రైతులకు మాత్రమే రుణమాఫీ అయ్యిందన్నారు. రైతుభరోసా వెంటనే అమలు చేయాలన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు అంజనేయులు, మండల కార్యదర్శి నాగరాజు, హుస్సేన్, కిష్టయ్య, రాములు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



అచ్చంపేట వాసవీకన్యకాపరమేశ్వరి దేవాలయంలో అమ్మవారు



కల్వకుర్తి వాసవీకన్యకాపరమేశ్వరి ఆలయంలో గజలక్ష్మీదేవిగా..



కొల్లాపూర్‌లో వెండి కవచం అలంకరణలో అమ్మవారు



పెద్దకొత్తపల్లిలో..



తెలకపల్లిలో..

ప్రారంభమైన నవరాత్రి ఉత్సవాలు

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా దసరా నవరాత్రోత్సవాలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. మొదటిరోజు అమ్మవారిని మండపాలలో ప్రతిష్ఠించారు. వివిధ రూపాలలో అమ్మవారు దర్శనమిచ్చారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు.

■ నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని స్థానిక మార్కెట్‌యార్డ్ నుంచి దుర్గాభవాని అమ్మవారి విగ్రహాన్ని ఊరేగించారు. అమ్మవారిని త్రిపురసుందరిదేవిగా అలంకరించారు. స్థానిక కొల్లాపూర్ చౌరస్తాలోగల జ్ఞానసరస్వతి ఆలయంలో పూజలు చేశారు.

■ కల్వకుర్తి పట్టణంలోని వాసవీకన్యకాపరమేశ్వరి దేవాలయంలో అమ్మవారిని గజలక్ష్మిదేవిగా అలంకరించారు. హనుమాన్‌చాలీసా, భగవద్గీత పారాయణం, గోపూజ, పల్లకీసేవ, సాముహిక కుంకుమార్చన భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ చైర్మన్ జూలూరి రమేష్‌బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.

■ బిజినేపల్లి మండలంలోని మంగనూర్, వెల్గొండ, లట్టుపల్లి, గంగారం, బిజినేపల్లి, పాలెం, వట్టెం వంటి గ్రామాల్లో దుర్గామాతకు పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు.



అచ్చంపేట భక్తమార్కండేయ శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

■ పెంట్లవెల్లి మండల కేంద్రంలో చౌడేశ్వరి ఆలయంలో అమ్మవారిని దుర్గామాతగా అలంకరణలో దర్శనమిచ్చారు.

■ పెద్దకొత్తపల్లి, పెద్దకార్పాముల వాసవీకన్యకాపరమేశ్వరి ఆలయాలలో అమ్మవారు బాలత్రిపుర సుందరిగా అలంకరించారు.

■ అమ్రాబాద్ మండలంలోని అమరేశ్వరాలయం, మన్ననూర్ వేణుగోపాలస్వామి ఆలయంతో పాటు పదర మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మండపాల్లో దుర్గామాత కొలువుదీరారు.

■ ఉప్పునుంతల కేదారేశ్వరాలయం, శాలివాహన వీధి, మండలంలోని కంసానిపల్లి, మర్రిపల్లి, తిర్మలాపూర్, లక్ష్మాపూర్, తాడూరు, వెల్టూరు, ఫిరట్వానిపల్లి, పెనిమిళ్ల తదితర గ్రామాల్లో దుర్గామాత అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠించారు. కాంసానిపల్లిలో బాల త్రిపుర సుందరి దేవీ రూపంలో దర్శనమిచ్చారు.

■ కొల్లాపూర్ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారి విగ్రహాన్ని వెండికవచంతో అలంకరించారు. వరిదేలలోని శమీవృక్షం వద్ద దుర్గాదేవిని బాలత్రిపుర సుందరిదేవిగా అలంకరించారు.

■ అచ్చంపేట, చారకొండ, జూపల్లిలో అమ్మవారు బాలత్రిపుర సుందరిదేవిగా దర్శనమిచ్చారు. శ్రీశైల ఉత్తర ముఖద్వారమైన ఉమామహేశ్వర క్షేత్రంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి కుంకుమార్చన చేశారు.

■ తెలకపల్లి, గౌరారం తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపాలలో దుర్గామాత కొలువుదీరింది. బాలత్రిపుర సుందరిదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. గంగాపూజ, మంగళతోరణం, స్వస్తిపుణ్యవచనం, ప్రధాన కలశ స్థాపన, కుంకుమార్చన, దుర్గాహోమం పూజలు నిర్వహించారు.

■ దోమలపెంట టీజీ జెన్‌కో పరిధిలోని శ్రీశైలం ఎడమగట్టు భూగర్భ విద్యుత్ కేంద్రంలో అమ్మవారిని బాలత్రిపుర సుందరి దేవిగా అలంకరించారు. సీఈ రామసుబ్బారెడ్డి, ఎస్ఈ(సివిల్)రవీంద్ర కుమార్, డీఈ ఎలక్ట్రికల్ లక్ష్మీనాయక్, ఏఈలు సందీప్, మురళీమోహన్ పూజలు చేశారు.



ఉప్పునుంతల మండలం కంసానిపల్లిలో..



అమ్రాబాద్ అమరేశ్వరాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



బిజినేపల్లి మండలం మంగనూర్‌లో..



మన్ననూర్ వేణుగోపాలస్వామి ఆలయంలో..



పెంట్లవెల్లిలో...



నాగర్‌కర్నూల్ పట్టణంలో త్రిపురసుందరిదేవిగా..



దోమలపెంట భూగర్భ విద్యుత్ కేంద్రంలో..

సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.10 లక్షల సాయం



కల్వకుర్తిరూరల్: మండలంలోని తాండ్రలో రోడ్డు నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కాయితీ ఆశాదీప్‌రెడ్డి రూ.10 లక్షల ఆర్థికసాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన గురువారం సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాండ్ర గ్రామ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తానన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, విజయసింహారెడ్డి, బాలకిష్టి, అశోక్, విజయ్, బాలస్వామి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి



అచ్చంపేట రూరల్: జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్, జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములు నాయక్‌లు అన్నారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఈనెల 6న అచ్చంపేటలో నియోజకవర్గ స్థాయి టీయూడబ్ల్యూజే(ఐజేయూ) విస్తృత సమావేశం నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, జాతీయ కౌన్సిల్ సభ్యుడు కర్ణయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు శ్యామ్ సుందర్, జిల్లా స్థాయి బాధ్యులు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో పవన్, సాయిబాబు, బాలస్వామి, శ్రీధర్, లక్ష్మీపతి, చంద్రశేఖర్, వెంకట్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఊరెళ్తున్నారా.. జాగ్రత్త

నాగర్‌కర్నూల్ (బిజినేపల్లి): దసరా పండుగ సందర్భంగా ఊర్లకు వెళ్లే వారు ఇంట్లో విలువైన వస్తువులు, ఆభరణాలు ఉంచోద్దని ఎస్‌ఐ నాగశేఖరరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అనుమానాస్పదంగా ఎవరైన కన్పిస్తే 100 కాల్ చేయాలని కోరారు.

ఘనంగా బతుకమ్మ సంబరాలు



కల్వకుర్తిలో బతుకమ్మలతో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు

తాడూరు: మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో గురువారం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. కూడలీల వద్ద యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాల వద్ద మహిళలు బతుకమ్మలు, కోలాటాలు ఆడారు. చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.

విద్యార్థుల సందడి..

కల్వకుర్తి టౌన్: పట్టణంలోని పలు పాఠశాలలో బతుకమ్మ వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. పాఠశాలల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు బతుకమ్మలను తీరొక్క పూలతో పేర్చి అందంగా అలంకరించారు. అనంతరం సమీపంలోని చెరువులు, కుంటలలో నిమజ్జనం చేశారు. ప్రిన్సిపాల్ రేణుధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఈగలపెంట విద్యుత్ కళాభారతి ఎదుట..

దోమలపెంట: ఈగలపెంటలోని విద్యుత్ కళాభారతి వద్ద ఇంజినీర్లు, ఉద్యోగుల సతీమణులు బతుకమ్మ ఆడారు. కోలాటాలతో అలరించారు.

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం



మాట్లాడుతున్న ఆంజనేయులు

చారకొండ: ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతామని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు చింత అంజనేయులు అన్నారు. మండలంలోని జూపల్లిలో గురువారం ఆ పార్టీ నాయకుల సమావేశం నిర్వహించారు. గ్రామ కార్యదర్శిని కంబాలపల్లి మధును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం గ్రామంలో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం చింత ఆంజనేయులు మాట్లాడుతూ జూపల్లి నుంచి వంగూరు గేట్ వరకు ఏర్పడిన గుంతలను వెంటనే పూడ్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి బాలస్వామి, నాయకులు ఎల్క శ్రీను, రాంపురం శేఖర్, వ్యవసాయ కూలీలు తదితరులు ఉన్నారు.

పల్లె చెరువుకు పొంచి ఉన్న ముప్పు



నిండిన వీరంరాజ్‌పల్లె చెరువు




చెరువు కట్టపై ప్రమాదకరంగా ఉన్న పగుళ్లు

బల్మూర్: మండలంలోని వీరంరాజ్‌పల్లి ఊర చెరువు కట్టకు ప్రమాదం పొంచి ఉంది. మిషన్ కాకతీయ పథకంలో భాగంగా 2016లో కట్ట మరమ్మతు పనులు చేపట్టినా అరకొర నిధులతో కట్టను పటిష్ఠంగా నిర్మించలేదు. గతేడాది నుంచి కట్టపై పగుళ్లు ఏర్పడి నెర్రెలువారింది. దీంతో కట్ట ఎప్పుడు గండి పడుతుందోనని రైతులు భయాందోళన చెందుతున్నారు. ప్రస్తుతం చెరువు నిండు కుండలా దర్శనమిస్తోంది. పాత గండి వద్ద చెరువులోని నీరు లీకేజీ అవుతోందని రైతులు వాపోతున్నారు. ప్రస్తుతం పాత గండి పడిన చోట, కట్టపై నెర్రెలు వారిన చోట తాత్కలిక మరమ్మతు చేపట్టాలని రైతులు, మృత్స్యకారులు కోరుతున్నారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

కోడేరు: పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన మండలంలోని జనుంపల్లిలో గురువారం చోటు చేసుకుంది. గ్రామస్తుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బోయ సాంబశివుడి చిన్నాన్న పర్వతాలు, కుమారుడు కృష్ణలు గొడవపడుతున్నారు. గమనించిన బోయ సాంబశివుడు వారిని విడిపించేందుకు వెళ్లాడు. వారు సాంబశివుడిని మందలించడంతో ఇంటికి వెళ్లాడు. ఈ విషయం తన సోదరుడు శంకర్‌కు తెలపగా అతను కూడా తిట్టడంతో మనస్తాపానికి గురయ్యాడు. దీంతో ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. చుట్టు పక్కల వారు గమనించి వెంటనే చికిత్స నిమిత్తం నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

అదృశ్యమైన యువకుడి కోసం గాలింపు



లింగాల: మండలంలోని ఎర్రపెంటకు చెందిన నిమ్మల శంకర్ తన స్నేహితుడు కృష్ణతో కలిసి గత నెల28న అటవీ దుంపల వేట కోసం నల్లమల అటవీ ప్రాంతానికి వెళ్లారు. అటవీ ప్రాంతంలో రాత్రి సమయంలో ఇద్దరు కలిసి నిద్రించిన సమయంలో శంకర్ అదృశ్యం ఘటన విధితమే. గురువారం పోలీసులు, అటవీశాఖ అధికారులు చెంచులతో కలిసి అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టారు. అటవీ ప్రాంతంలో ఉన్న సీసీ కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అదృశ్యమైన వ్యక్తి వివరాలు తెలవలేదు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

తెలకపల్లి: రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైన ఘటన గురువారం చోటుచేసుకుంది. స్థానికులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గోలగుండం గ్రామానికి చెందిన బుచ్చయ్య, బల్మూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మల్లేష్‌లు గోలగుండం నుంచి ఆటోలో బయలుదేరారు. తెలకపల్లి, గౌరెడ్డిపల్లి గ్రామాల మధ్య బైక్ ఆకస్మాత్తుగా ఎదురుకావడంతో బైక్‌ను తప్పించి బోయి ఆటో బోల్తాపడింది. ఈ ప్రమాదంతో ఆటోలో ఉన్న బుచ్చయ్య, మల్లేష్‌లకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్సనిమిత్తం నాగర్‌కర్నూల్‌కు ఆస్పత్రికి తరలించారు.

డిజిటల్ కార్డు సర్వేకు సహకరించాలి



కంటోనిపల్లిలో సర్వేపై అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

వెల్దండ: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ కార్డు సర్వేకు ప్రజలు సహకరించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. గురువారం మండలంలోని కంటోనిపల్లిలో కసిరెడ్డి నారాయణరెడ్డి అధికారులతో కలిసి డిజిటల్ సర్వేను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే రాష్ట్రం, ఒకే కార్డు కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. నియోజకవర్గంలోని కంటోనిపల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. అనంతరం గ్రామంలోని హైమాస్ట్ లైట్ల ఏర్పాటును భూమిపూజ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో కల్వకుర్తి ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ కార్తీక్ కుమార్, ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి, ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ రేవంత్‌రెడ్డి, ఎంపీఓ లక్ష్మణ్, ఆర్‌ఐ శంకర్, కార్యదర్శులు ఫైయాజ్, గిరిగౌడ్, మంజుల, మాజీ సర్పంచ్ పెద్ది రామకృష్ణ, ఉపసర్పంచ్ సురేందర్, నాయకులు సంజీవ్ కుమార్ యాదవ్, మట్ట వెంకటయ్యగౌడ్, మోతీలాల్‌నాయక్, పర్వత్‌రెడ్డి, కృష్ణముదిరాజ్, శేఖర్, శ్రీనివాస్‌యాదవ్, ఎర్ర శ్రీనుముదిరాజ్, తదితరులు ఉన్నారు.

దేవినేనిపల్లిలో..

పెద్దకొత్తపల్లి: మండలంలోని దేవినేనిపల్లిలో కుటుంబ డిజిటల్ కార్డు సర్వేను కొల్లాపూర్ ఆర్డీఓ నాగరాజు ప్రారంభించారు. సర్వేకు వచ్చే అధికారులకు అవసరమైన సమాచారాన్ని ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ జేకే మోహన్, ఎంపీడీఓ నాగేంద్రం, డీటీ రమేష్‌నాయక్, ఆర్‌ఐ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి దేవ, మాజీ సర్పంచ్‌లు కిషన్ నాయక్, రజిత, కొండల్‌రావు పాల్గొన్నారు.

పోరాటాలతోనే కుల నిర్మూలన సాధ్యం



మాట్లాడుతున్న పరశురాములు

తాడూరు: పోరాటాలతోనే కుల నిర్మూలన సాధ్యమని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కాశన్న అన్నారడు. కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో గురువారం జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 26 ఏళ్లుగా కుల నిర్మూలన కోసం కేవీపీఎస్ పోరాడుతోందన్నారు. దళితులపై దాడులను ప్రభుత్వాలు అరికట్టాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కే కాశన్న, పరశురాములు, చంద్రయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో కేవీపీఎస్ జెండాను గురువారం జిల్లా ప్రధాన కార్యదర్శి పరశురాములు ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1998 అక్టోబర్ 2న కేవీపీఎస్ ఆవిర్భవించిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, సబప్లాన్ చట్టాలు సాధించిన ఘనత కేవీపీఎస్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో జగన్, కురుమయ్య, వెంకటయ్య, రాధకృష్ణ, విజయ్‌కుమార్, కృష్ణయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నిధుల మంజూరు పత్రాల పంపిణీ

కల్వకుర్తి టౌన్: మున్సిపాలిటీలోని పలు కుల సంఘాల భవనాల నిర్మాణాలు, మరమ్మతులకు సంబంధించి రూ.1.07 కోట్లు ఎస్‌డీఎఫ్ (స్పెషల్ డెవలప్‌మెంట్ నిధులు) ఎమ్మెల్యే నిధుల కింద మంజూరు పత్రాలను మాజీ సర్పంచ్ ఆనంద్‌కుమార్ అందజేశారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 24 కుల సంఘాలకు సంబంధించిన సభ్యులకు వాటిని అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, పలు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.